

ఏటూరునాగారం : ప్రయాణికులకు స్వీట్లు పంచుతున్న నేతలు



మంగపేట : పటాకులు కాల్చుతున్న బీఆర్ఎస్ నాయకులు



వెంకటాపూర్ : నినాదాలు చేస్తున్న శ్రేణులు



మహాముత్తారం : సంబురాలు చేసుకుంటున్న నాయకులు



మహదేవపూర్ : సంబురాల్లో నాయకులు, కార్యకర్తలు

# జనం మెచ్చిన మేనిఫెస్టో

- సీఎం కేసీఆర్ హామీలపై బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు
- ములుగు, జయశంకర్ జిల్లాల్లో స్వీట్లు పంచిన నేతలు, కార్యకర్తలు
- మూడోసారిగా తమదే అధికారమని వెల్లడి
- ప్రతిపక్షాల్లో వణుకు మొదలైందంటున్న నేతలు



భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్‌లో స్వీట్లు తినిపించుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు

కృష్ణకాలనీ/ ములుగు రూరల్/ ఏటూరునాగారం/ మంగపేట/ మహదేవపూర్/ వెంకటాపూర్/ మహాముత్తారం, అక్టోబర్ 15 : దేశం మెచ్చే పథకాలను అమలు చేస్తూ రాష్ట్రంలో రెండు సార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ మరోసారి సీఎం కేసీఆర్ సారథ్యంలో సబ్బండ వర్గాల సంక్షేమ మేనిఫెస్టోను ప్రజల ముందు ఉంచింది. దీంతో ఆదివారం బీఆర్ఎస్ ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో పార్టీ నేతలు కార్యకర్తలు సంబురాలు జరుపుకున్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో పార్టీ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ పటేల్ ఆధ్వర్యంలో పటాకులు కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేండ్లలో సీఎం కేసీఆర్ తెలంగాణను ఎంతో అభివృద్ధి చేశారన్నారు. కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తిని చూసి ప్రజలు 62 ఎమ్మెల్యే సీట్లతో రాష్ట్రంలో మొదటిసారి అధికారం ఇస్తే, రెండో సారి అభివృద్ధిని చూసి 88 సీట్లు ఇచ్చి అధికారం కట్టబెట్టినట్లు చెప్పారు. ఇప్పుడు మూడో సారి అధికారంలోకి రాబోతున్నదన్నారు. సీఎం కేసీఆర్ విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రతి గడపకు తీసుకెళ్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపునకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్‌కుమార్, టీబీజీకేఎస్ బ్రాంచీ కమిటీ ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య, కౌన్సిలర్లు బద్ది సమ్మయ్య, ధార పూలమ్మ, జక్కం రవికుమార్, మంగళపెల్లి తిరుపతి, నూనె రాజు, సజ్జనపు స్వామి, పానుగంటి హారిక, నాయకులు సెగ్గం సిద్ధు, కళ్లెపు రఘుపతిరావు, అల్లూరి కుమార్, మేనం రాజేందర్, మోకిడి అశోక్, సంకటి మొగిలి, దినేశ్, బాలరాజు, జనాగాం శ్రీనివాస్, దుర్గం అశోక్, శ్రీకాంత్, గండి శ్రీనివాస్, బండారి రవి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారిపై నాయకులు పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. దేశంలోని ఏ రాష్ట్రానికి సాధ్యం కాని పథకాలను అమలు చేయడమే కాకుండా ప్రజల సంక్షేమానికి మరిన్ని పథకాలు ప్రకటించడం గొప్ప విషయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ పాలన కొనసాగుతుందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ కావడం ఖాయమని తెలిపారు. అదేవిధంగా ములుగులో నాగజ్యోతి గెలుపు తథ్యమని వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు సాని కొమ్ము రాజ్యలక్ష్మి రమేశ్‌రెడ్డి, గొర్రె సమ్మయ్య, పీఏసీఎస్ చైర్మన్ చిక్కుల రాములు, నాయకులు వేములపల్లి భిక్షపతి, డోలి రమేశ్, మేర్గు సంతోష్, గజ్జి నగేశ్, హజార్, కోగిల మహేశ్, గరిగె రఘు, అంకూస్, దూడబోయిన శ్రీనివాస్, నాజర్‌ఖాన్, కనకం లింగమూర్తి, మండల కోఆప్షన్ మెంబర్ యూనూస్ పాల్గొన్నారు. ఏటూరునాగారంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు సంబురాలు జరుపుకున్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్, ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, సర్పంచ్ ఈసం రామ్మూర్తి, నాయకులు కూనూరు మహేశ్, కావిరి చిన్ని కృష్ణ, కుమ్మరి చంద్రబాబు, కాళ్ల రామకృష్ణ, ఎర్రల ఎల్లయ్య, సప్పిడి రాంనర్సయ్య, పొడెం శోభన్, బాబా, బాసాని శేఖర్, అల్లంల చంటి, కొంరయ్య, దడిగల లక్ష్మణ్, కొండాయి చిన్ని, పర్వతాల ఎల్లయ్య, చాంద్, బట్టు రమేశ్ పాల్గొన్నారు. మంగపేటలో పార్టీ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, రైతు బంధు సమితి జిల్లా సభ్యుడు పచ్చ శేషగిరిరావు, నాయకులు కుర్బన్ అలీ, మాజీ జడ్పీటీసీ శిద్దంశెట్టి వైకుంఠం, గోస్కుల లక్ష్మి, చల్లగురుగుల తిరుపతి, తుక్కాని శ్రీనివాస్, చిట్టిమల్ల బాలకృష్ణ, సోయం ఈశ్వర్, సుదర్శన్, వసురాం నాయక్, చంద్రం, పురుషోత్తం, ప్రభాకర్, పార్వతి, సుధాకర్, నాగేశ్వర్‌రావు, రవీందర్, అయూబ్, సతీశ్, సత్యం, శ్రీను, ఫిరోజ్, జబ్బ సమ్మయ్య, వేణు, ఉప్పలయ్య, ప్రశాంత్, రాము, బోడ మహేశ్, గుడివాడ శ్రీహరి, రాజకుమార్, చందు, కూకట్ల శ్రీను పాల్గొన్నారు. మహదేవపూర్ మండలకేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్‌రావు ఆద్వర్యంలో పటాకులు కాల్చి సంబురాలు చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్ పర్సన్ పెండ్యాల మమతా మనోహర్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు కేదారి గీతాబాయి, సర్పంచ్ శ్రీపతిబాపు, ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, మండల మహిళా అధ్యక్షురాలు ఓడేటి స్వప్న, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు బండం లక్ష్మారెడ్డి , పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, యూత్ పట్టణ అధ్యక్షుడు కూరతోట రాకేశ్, కాళేశ్వరం ఆలయ మాజీ చైర్మన్ పోత వెంకటస్వామి, ఆలయ డైరెక్టర్లు కలికోట దేవేందర్, కుంభం పద్మ, ఉపాధ్యక్షుడు చకినారపు చందు, బీసీ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బాపురావు, వెమునూరి జక్కయ్య పాల్గొన్నారు. వెంకటాపూర్ మండలకేంద్రంతో పాటు పాలంపేట, నల్లగుంట గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మాడుగుల రమేశ్, ఎంపీటీసీ పోశాల అనితా వీరమల్లు, కో ఆప్షన్ సభ్యులు జహీర్‌పాషా, సర్పంచ్ మెడబోయిన అశోక్ పాల్గొన్నారు. మహాముత్తారం మండలకేంద్రంలో నాయకులు పటాకులు కాల్చి సంబురాలు జరపుకున్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మందల రాజిరెడ్డి, కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాదారపు స్వామి, మహిళా అధ్యక్షురాలు లింగమల్ల రుమాదేవి, నాయకులు రాజబాబు పాల్గొన్నారు.

## ఆకాంక్షలకు అద్దం పట్టేలా..

- స్వర్ణయుగం సీఎం కేసీఆర్ పాలన
- సంక్షేమ పథకాలతో ప్రజలకు మేలు
- జడ్పీ చైర్ పర్సన్, ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి



ములుగు, అక్టోబర్15 (నమస్తే తెలంగాణ) : దేశంలో ఎక్కడా లేని పథకాలను అమలు చేస్తున్న సీఎం కేసీఆర్ ఆదివారం విడుదల చేసిన బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రజల ఆకాంక్షలకు అద్దంపట్టేలా ఉందని జడ్పీ చైర్‌పర్సన్, ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ సంక్షేమంలో కేసీఆర్ పరిపాలన స్వర్ణయుగమని, ఇలాంటి పథకాలు ఏ రాష్ట్రాల్లో అమలు కావడం లేదని అన్నారు. సబ్బండ వర్గాలకు కొండంత అండ కల్పించేలా సీఎం కేసీఆర్ రూపొందించిన మేనిఫెస్టో ఉందని అన్నారు. ప్రస్తుతం ఉన్న పథకాల పరిధిని పెంచి లబ్ధిదారులకు మరింత మేలు జరిగేలా పలు అంశాలను చేర్చడంపై హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సంపదను పెంచుతూ పథకాలను ప్రవేశపెడుతూ పదేళ్లుగా తెలంగాణ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని నేడు వెల్లడించిన మేనిఫెస్టోతో తేలిపోయిందన్నారు. ప్రజలంతా ఆలోచించి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ఆమె అభ్యర్థించారు.

# ములుగు బీఆర్ఎస్‌లో నయా జోష్

- కారెక్కిన రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు
- మంత్రి కేటీఆర్ సమక్షంలో హైదరాబాద్‌లో చేరిక
- హాజరైన నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి పోచంపల్లి, ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి



పార్టీలో చేరిన వారితో మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ పోచంపల్లి, ములుగు అభ్యర్థి నాగజ్యోతి, రెడ్కో చైర్మన్ సతీశ్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు, నాయకుడు ధరమ్‌సింగ్

ములుగు, అక్టోబర్15 (నమస్తే తెలంగాణ) : ములుగు బీఆర్ఎస్‌లో నయా జోష్ కనిపిస్తున్నది. బలమైన నాయకులు చేరుతుండడంతో పార్టీ బలం పెంచే పనిలో నేతలు ఉత్సాహంగా ముందుకు సాగుతున్నారు. అందులో భాగంగా రెండేళ్లుగా స్వతంత్ర్య ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించుకొని నిత్యం ప్రజల్లో తిరుగుతున్న రిటైర్డ్ మున్సిపల్ కమిషనర్ భూక్యా దేవ్‌సింగ్, టీడీపీ ములుగు జిల్లా అధ్యక్షుడు ఈర్ల వెంకన్న(కోళ్ల వెంకన్న) బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి ఆధ్వర్యంలో వారు బీఆర్ఎస్‌లో చేరగా మంత్రి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ములుగు జిల్లా ప్రజలపై సీఎం కేసీఆర్‌కు అత్యధిక ప్రేమ ఉందని, అందుకే 2018లో అభ్యర్థి ఓడినా ములుగును జిల్లాగా చేసి అభివృద్ధి చేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో నాగజ్యోతి గెలుపుకు కృషి చేయాలని మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు.

### బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

*– రిటైర్డ్ కమిషనర్ దేవ్‌సింగ్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకన్న*

మంత్రి చందూలాల్ హయాంలో జరిగిన అభివృద్ధి తర్వాత మళ్లీ కేసీఆర్ చొరవతోనే ములుగు జిల్లాగా ఏర్పడిందని రిటైర్డ్ కమిషనర్ దేవ్‌సింగ్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకన్న అన్నారు. ఇక్కడి ప్రజలకు అభివృద్ధి అంటే ఏంటో తెలుస్తున్నదన్నారు. నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతోనే బీఆర్ఎస్‌లో చేరినట్లు వారు ప్రకటించారు. అభ్యర్థి నాగజ్యోతి గెలుపు ఖాయమైందని, అందుకు శాయశక్తులా తాము కృషి చేస్తామని వివరించారు. కాంగ్రెస్, బీజేపీలు ఎన్ని కుట్రలు పన్నినా గెలిచేది బీఆర్ఎస్ పార్టీ, అభివృద్ధి సంక్షేమ పథకాలేనని వెల్లడించారు. ములుగు నియోజకవర్గంలో 25వేల మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థి తప్పక గెలుస్తుందని వారు స్పష్టం చేశారు. మంత్రి కేటీఆర్‌ను కలిసిన వారిలో రెడ్కో చైర్మన్ వై సతీశ్‌రెడ్డి, రోడ్డు భవనాల అభివృద్ధి సంస్థ చైర్మన్ మెట్టు శ్రీనివాస్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు, మాజీ మంత్రి చందూలాల్ తనయుడు అజ్మీరా ధరమ్‌సింగ్, సీనియర్ నాయకులు పోమానాయక్, ఓసీడీఎంఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, పోడెం కృష్ణప్రసాద్, కొమురం ప్రభాకర్, సకినాల శశికాంత్, రియాజ్‌మీర్జా తదితరులు ఉన్నారు.